# అనుకోని అనుభవం

సుభద్రకు సాధారణంగా కోపం రాదు. వచ్చిందా అంత తొందరగా పోదు. శాంతంగుండే తత్వం అంతేనేమో! తొందరగా కోపంవచ్చే మనిషిని తొందరగానే శాంతపర్చవచ్చును. అయితే సుభద్రకు అంత కోపం రావడానికి కారణం లేకపోలేదు. ఆరోజు ఉదయం తన స్నేహితురాలు పుష్ప తనను చూడడానికి వచ్చింది. వివాహం కావడం వల్ల 4 వ ఫారంతోనే సుభద్ర చదువుకు స్వస్తి చెప్పింది. లేకుంటే పుష్పతోబాటు సుభద్రకూడ యీ పాటికి యింటరు చదువుతూ వుండవలసింది. సుభద్ర వివాహం కాగానే చదువు మానివేసినందుకు పుష్ప చాలా విచారించింది. కాని, సుభద్ర భర్త రమణారావు చాలా మంచివాడనీ, చాలా చమత్కారి అనీ, తానంటే యెంతో ప్రేమయనీ, తమ దాంపత్యాన్ని యెన్నో విధాల వర్ణించి తరచు పుష్పకు చెపుతూవుండేది సుభద్ర! అవన్నీ విన్నపిదప సుభద్ర పొందే ఆనందాన్నీ, సుఖాన్నీ చూచి పుష్ప చాలా సంతోషించింది. "నీ అందాల రాజుతో ఆనందంగా గడిపే నీ జీవితమే, గమ్యం తెలియని నా విద్యార్థిని జీవితంకంటే యెన్నో రెట్లు నయం" అని పుష్ప అంటే సుభద్ర శరీరం ఆనందంతోనూ, గర్వంతోనూ గగుర్పొడిచింది. సుభద్ర కొడుకును ముద్దులాడుతూ "నీ భర్తను సరిగ్గా ఫోటో తీసేసేవే సుభద్రా! ఈ బిడ్డను చూస్తేనే, మీ దంపతుల అనురాగం వెల్లడవుతోంది" అనికూడ అంది.

రమణారావుకు తనయందుండే ప్రేమనూ, అతని చమత్కారం ప్రత్యక్షంగా పుష్పకు చూపించి, ఆమె పొగడ్తలు మరొకసారి విని ఆనందించాలని సుభద్ర అనుకొని, రమణారావు వచ్చే వేళ అయ్యిందనీ, ఆయన్ని చూచిపొమ్మని పుష్పను కోరితే ఆమె అంగీకరించింది. ఇంతలో రమణారావు రావడం, సుభద్ర తన స్నేహితురాల్ని అతనికి పరిచయం చేయడంకూడ జరిగింది. ఇక తన భర్త చమత్కారం పుష్పకు తెలియడమే తరువాయి. ముగ్గురూ చాలాసేపు కబుర్లు చెప్పుకున్న పిదప "మా సుభద్ర మీకు దొరకడం నిజంగా మీ భాగ్యం" అంది పుష్ప.

రమణారావు సుభద్రవైపు చూచి చిలిపిగా నవ్వేడు. సుభద్ర గర్వంతో చిరునవ్వు విసిరింది. అంతటితో రమణారావు వూరుకుంటే యెంతో బాగుండేది.

"యేదో లెండి! కోకిల లేనిచోట కాకియే కోకిల అనుకోవాలి" అన్నాడు. పుష్ప నవ్వింది. కాని సుభద్రకు తల కొట్టివేసినంత పని అయ్యింది. తన గొప్పతనం, తన భర్త గొప్పతనం ప్రదర్శించబోయే తన స్నేహితురాలి ముందు తన కింత అవమానమా "కోకిల లేనిచోట కాకియే కోకిల" అనుకోవాలట. ఎంత అవమానం! పుష్ప యేమనుకుంటుంది? తన భర్త తనను అలాగే ప్రేమిస్తున్నారా? ఛీ! యింత మాటపడి యెలా వూరుకోవడం? యెంత అవమానం? యెంత అవమానం!! కొంతసేపైన తర్వాత పుష్ప వెళ్ళిపోయింది. సుభద్ర ఆ రాత్రి రమణారావుతో మాట్లాడలేదు. ఎందుకో రమణారావుకూడ మౌనంగా వున్నాడు. సుభద్రకు నిద్రపట్టలేదు. తన భర్తకు తగిన గుణపాఠం నేర్పాలి. ఏమి

శ్రీ కాపూరి నరసింహశెట్టి

చేయడం? ఒకటే ఆలోచన! తన రెండేళ్ళ బిడ్డను తీసుకొని తాను తండ్రిగారింటికి వెళ్ళిపోవాలి. చాలా రోజులవరకూ భర్తకు వుత్తరం వ్రాయకూడదు. అతను వ్రాసినా జవాబీయకూడదు. వెళ్ళిపోయేటప్పుడు ఒక చీటీ వ్రాసి టేబిలుపై పెట్టాలి. ఏమని వ్రాయాలి? చాలాసేపు ఆలోచించింది. తోచలేదు. భర్తవైపు చూచింది. నిశ్చలంగా నిద్రపోతున్నాడు. ఆమె కోపం ద్విగుణీకృతమయింది. ఉత్తరం యెలా వ్రాయాలో ఆలోచించి, ఆఖరికి ఆ అర్ధరాత్రిలోనే వ్రాయడం మొదలుపెట్టింది.

"నేనొక కోకిలననుకొని, మీ హృదయం ఒక వుద్యానవనమనుకొని, నేనింతవరకూ హాయిగా గడిపేను. కాని నేనొక కాకిని మాత్రమేననీ, కోకిల లేని కారణంగా నన్నే కోకిలగా మీరు భావించుకుంటున్నారనీ, ఈ నాడు నా స్నేహితురాలి సమక్షంలో మీరు చెప్పేవరకూ నాకు తెలీదు. నేను కోకిలను కాదని తెలుసుకున్న తర్వాత నాకు మీ హృదయోద్యానవనంలో తావులేదు. యెగిరిపోతున్నాను. నేను కోకిలనైన పిదప గాని, లేక మీరు నన్ను నిజమైన కోకిల అనుకున్నప్పుడు గాని మన కలయిక. అంతవరకూ నేను మా నాన్నగారి యింటివద్దనే వుంటాను.

ఇట్లు

సుభద్ర."

వ్రాసిన వుత్తరం తలగడక్రింద పెట్టుకొని పండుకుంది సుభద్ర. అయినా ఆమె ఆలోచనలకు అంతం కనుపించలేదు. వెళ్ళిపోవాలి. తెల్లవారి రమణారావు ఆఫీసుకు వెళ్ళిపోగానే తలుపులు తాళాలు వేసి తాను తండ్రిగారింటికి వెళ్ళిపోవాలి. యెంత అవమానం! యింకా రాత్రి 12 గంటలు మాత్రమే అయ్యింది. నిద్ర రావడం లేదు.

సుభద్ర అనుకోవడం యేమిటి, తండ్రిగారింటికి చేరుకోవడం యేమిటి, అన్నీ అనుకున్నట్లే జరిగిపోయేయి. సుభద్ర చాలా పట్టుదలగల మనిషి. కొంచెం పెంకితనం. తల్లీ తండ్రీ, అన్నా వదినా, యెంతో ఆత్రంగా ప్రశ్నించేరు—తన రాక కారణం. తండ్రి మీద చెడు స్వప్నం చేసిందని అందువల్ల భర్త అనుమతిపొంది చూడడానికి వచ్చేనని బొంకింది.

ఆ మరునాడంతా సుభద్ర ఆలోచనలు రమణారావు మీదనే వున్నాయి. యీ పాటికి ఆఫీసునుంచి వస్తారు. తాళాలు చూచి ఆశ్చర్యపోతారు. ప్రక్కింటావిడ తాళాలు యిస్తుంది. తలుపులు తీసుకొని యిల్లంతా వెదుకుతారు. యీ పాటికి నా వుత్తరం దొరుకుతుంది. చదువుకుంటారు. యిదే ఆలోచన. రకరకాల ఆలోచనలు సృష్టించుకొని తాను చేసినపనికి చాలా సంతోషించింది.

తాను పుష్ప యెదుటగా అలా అనడం తప్పేనని రమణారావు వ్రాస్తే ఆ వారంలోనే తిరిగి తన యింటికి వెళ్ళిపోవాలనుకుంది. కాని వారం తిరిగినా అతనివద్దనుంచి ఒక్క వుత్తరమైనా రాలేదు. ఒకవేళ కోపం వచ్చిందేమో! కోపంవస్తే రాని. తన నింత అవమానం చేసి, పైగా తనమీద కోపగించడమేమిటి?

ఒకటి, రెండు, మూడు వారాలు గడచిపోయేయి. కాని అనుకున్న ప్రకారం రమణా

# విభేదం

కోపంతో తండ్రి క్రిందపడి యిలా అన్నాడు.

"ఎవరా మామిడి చెట్టు నరికింది?"

అప్పుడు కొడుకు తలవంచుకొని యిలా అన్నాడు:

"నేనే కొట్టాను నాన్నా. ఇదిగో యీ పిడ్డకత్తితో నేనే నరికాను."

తండ్రి కోపగించి కుమారుని ఒక చెంపకాయ కొట్టాడు.

"మరి రాముడు మొన్న చెట్టు నరికితే తప్పు ఒప్పుకుంటే వాళ్ళ నాన్న వాణ్నేమీ అనకుండా వూరుకొన్నాడు. నువ్వేం నన్నిలా కొట్టావు!" అన్నాడు కొడుకు ఏడుస్తూ.

"ఆ! అదంతా సరే! రాముడు చెట్టు నరికినప్పుడు వాళ్ళ నాన్న ఆ చెట్టుమీద లేడు గనక!" అన్నాడు గొణుగుతూ తండ్రి.

---

గాని నచ్చినుంచి బాగా లేదు. సుభద్ర ధైర్యం సడలసాగింది. ఒక వేళ ప్రాయకేమోనీ లేక నుసీచేసింగేమో! హోటలు భోజనం పడలేదేమో! యెంతైనా తన భర్త చాలా మారిపోయారు. ఒక వారంరోజుల్లో ఆయన రాకపోకం గాని, క్షమాపణ కోరడం గాని జరుగుతుందని తాను యిలాగని చేసింది. కాని మూడు వారాలు గడిచిపోయాయి. ఒక వేళ తను చేసిన పని మంచిదికాదేమో! యింకొక వారం గడిచి పోయింది. తల్లి తండ్రి, అన్నా వదిన తన రాకతో ప్రేమతో చూసుకుంటున్నారు. అయినా యేదో లోటు, హృదయమిచ్చి నవ్వలేని లోటు కనిపిస్తూవుంది సుభద్రకు. అయినదేదో అయిపోయింది. తను కోరిన పనికి తనే క్షమాపణ కోరుకోదలచింది. తన యింటికి తాను వెళ్ళిపోతానని తల్లితో చెప్పింది. తండ్రి నాలుగు రోజుల తర్వాత గాని మంచిరోజు లేదన్నాడు.

రేపు సుభద్ర ప్రయాణమవగా యీ రోజు తండ్రిపేర టెలిగ్రాం వచ్చింది. అందులో అతి భయంకరమైన వార్త. గుండెలు బద్దలు చేసే పిడుగు, యింటిలోని వాళ్ళనందర్నీ గోలుమనిపించే విషాద, దారుణవార్త వుంది. "సుధాకరరావు మోటారు ప్రమాదంలో మరణించాడు" అని అతని స్నేహితుడు ఇచ్చిన టెలిగ్రాం.

సుభద్ర కెవ్వున కేక వేసి క్రింద పడి పోయింది. మూర్ఛ వచ్చినట్లయ్యింది. కొంత సేపటికి తన తల్లి వడిలో తలవంచుకొని బస్సులో ప్రయాణం చేస్తున్నట్లు తెలుసుకొంది. తన ప్రియమైన భర్త మోటారు ప్రమాదంలో మరణించాడు. తెలుసుకుంటూనే తల్లి ఒడిలో కుమిలి కుమిలి యేడ్చింది.

తలమీద పెద్ద గాయం, రక్తంలో తడిసి పోయిన బట్టల్లో నిర్జీవుడై వున్న తన అందాల రాజును చూచి పిచ్చిదానిలా కేకలు వేస్తూ తల బాదుకుంటూ, శవంమీద పడి యేడ్చింది సుభద్ర. ముఖంమీద ముద్దులు పెట్టుకుంది. ఆ ముద్దుల్లో మునుపటి మధురం లేదు. ఆ కళ్ళల్లో మునుపటి వెలుగు లేదు. ఆ ముఖంలో మునుపటి మందహాసం లేదు. అంతా చప్పబడి పోయింది. పెదిమలనిండా రక్తం అంటుకొంది అయ్యో! తననింత ప్రేమించిన హృదయేశ్వరుడు యింత త్వరలో, యింత హీనంగా, యింత బలాత్కారంగా, యెక్కడికో, తను లేని సమయంలో తననువిడిచి దూరంగా యెక్కడికో తిరిగి రాలేనిచోటికి, శాశ్వతంగా విడిపోయేచోటికి వెళ్ళిపోయాడు. తన ఆశలపంట గాలివానకు కూకటివేళ్ళతో కూలిపోయిన మహావృక్షంలా అకస్మాత్తుగా కూలిపోయింది. తన జీవితనౌక తుఫానుకు మునిగిపోయిన నౌకలా, మహాసముద్రంలో లోతుకంటా మునిగిపోయింది. దివ్యజ్యోతులతో తళతళలాడే తన గృహం విధి కల్పించిన యీ పెనుగాలిలో కళావిహీనమై, కాళరాత్రిలోని స్మశానమైపోయింది. తనను నవ్వించి కవ్వించే తన నాథుడు, ఆనందాన్ని హాయిని కలిగించే తన ప్రాణేశ్వరుడు యిక తనకు లేడు. తా నిప్పుడొక విధంతువు. తన నిండు జీవితంలో యీ నాలుగు సంవత్సరాలేనా భగవంతుడు దాంపత్య సౌఖ్యాన్ని లిఖించింది? అబ్బ! తన భర్తను తనెలా మరచిపోగలదు? యెలా విడిచిపెట్టగలదు? లేదు. విడిచిపెట్ట లేదు. గట్టిగా పట్టుకొంది. గుండెలకు హత్తుకుంది. మీదపడి మొత్తుకుంది. యెలుగెత్తి యేడ్చింది. అయినా ఆ శవం యేమి చేయగలదు? పాపం సుభద్ర జీవితం దీపంలేని యిల్లు నీరులేని బావి.

ఆమె యేడ్చింది. పిల్చింది. కంఠమెత్తి మరోసారి పిలిచింది. ఆఖరుసారిగా హృదయానికి హత్తుకుంది. రక్తంతో తడిసిన ఆ శవం బుగ్గలను తన బుగ్గలకు రాపిటింది. మూసుకుపోయిన అతని కళ్ళపై అతని పెదిమలపై యెన్నో ముద్దులు పెట్టుకుంది. అవే ఆమె జీవితంలో ఆఖరి ముద్దులు. అవే ఆమె జీవితంలో ఆఖరి చూపులు. బలవంతంగా ఆమెను లాగివేస్తుంటే తప్పించకొని ఆ శవం కాళ్లకు సాష్టాంగ నమస్కారం చేసింది. ఇద్దరు స్త్రీలు పట్టుకొని ఆమెను పైకి లేవదీసేరు. నలుగురు పురుషులు జీవంలేని తన భర్తను తీసుకుపోతూంటే సుభద్ర కెవ్వున కేక వేసి క్రింద కూలిపోయింది.

తర్వాత సుభద్రను ఆమె రెండేళ్ళ బిడ్డను తండ్రిగారింటికి తీసుకుపోయారు. యెంతో మంది బంధువులు, స్నేహితులు వచ్చారు. కంఠం పోయేవరకూ, ఓపిక వున్నంతవరకూ, కంటిలోని నీరంతా ఓడిపోయేవరకూ, శోష వచ్చి పడిపోయేవరకూ భర్తను తలచుకొని వెక్కి వెక్కి, కుళ్ళికుళ్ళి యేడ్చింది సుభద్ర. పుస్సు కూడా వచ్చింది. ఆ రోజు సుభద్ర దుఃఖాన్ని చూచినవాళ్ళకు సైతం కడుపు తరుక్కుపోయింది.

హిందూ ధర్మశాస్త్ర ప్రకారం కర్మకాండ జరిగిపోయింది. తనకు వూహా తెలిసినప్పటి నుంచీ తన నొసటను వుండే పవిత్రమైన కుంకుమతిలకం శాశ్వతంగా చెరిగిపోయింది. తన భర్తకు యిష్టమైన తన చేతి అందమైన గాజులు భళున పగిలిపోయాయి. తన భర్తయే పోయినప్పుడు తన కేవన్నీ యెందుకు?

కొన్ని రోజులు సుభద్ర తిండి యెరుగదు. కొన్ని వారాలు నిద్ర యెరుగదు. కొన్ని నెలలు నిర్ఘముఖం యెరుగదు. యింటిలో వారితో సైతం మాట్లాడ యెరుగదు.



సుభద్ర భర్తను చూచినదే గొల్లుమన్నది

భగవంతుని సృష్టి రహస్యం ప్రకారం క్రమంగా సుభద్ర తన దుఃఖాన్ని తనలోనే దిగమ్రింగగలిగేది. యెవ్వరూ లేని సమయంలో తనలో తానే దుఃఖించేది. కాని యెడారి లాంటి తన జీవితంలో కోయిలలాంటి తన కొడుకు, దీపంలేని స్మశానంలాంటి తన హృదయానికి దివ్యజ్యోతిలాంటి తన ముద్దుల కొడుకు, మరువలేని తన భర్తను మూడు మూర్తులా పోలిన తన చిన్నారి కొడుకును చూచుకొని ఆనందంతో మురిసిపోయేది. ఆ బిడ్డ కన్నులు, ముక్కు, చెవులు చూచి తన భర్తను హృదయంలో చిత్రించుకొని పూజించేది.

దీపావళి వచ్చింది యెక్కడ చూచినా ఆనందం తొణికిసలాడుతోంది. యింటింటా ముగ్గులు. బాగులుతీరిన దీపాలు రకరకాల టపాకాయల శబ్దాలు. రంగురంగుల వెలుగులు సుభద్ర బైటకు రానేకూడదనుకుంది. కాని తన ముద్దుల బిడ్డను తాతగారి ఒడిలో కూర్చుని కాల్చే పువ్వొత్తులు చూచి ఆనందించాలని వచ్చింది. అలా చూస్తూవుంటే క్రిందటి దీపావళి సుభద్రకు జ్ఞాపకం వచ్చింది. తన భర్త యెన్నో రకరకాల మతాబాలు చిచ్చుబుడ్లు వగైరాలు తెచ్చారు. తాము కాల్చారు. తన బిడ్డచేత కాల్పించారు. ఎంతో ఆనందంగా నవ్వుతూ తనతో వేళాకోళాలాడుతూ, విష్ణుచక్రం వెలిగించారు. అది గిరున తిరుగుతూ తన మీదకే వచ్చింది. ఎంత తప్పించుకున్నా చీర అంటుకుంది. రమణారావు వెంటనే దాన్ని ఆర్పి వేశాడు. తను అతనివైపు కోపంగా చూచింది.

“అంత మాత్రానికే వుడుక్కుంటావెందుకు? యీ వయసులో వేళాకోళాలాడుకోకపోతే ముసలివాళ్ళమైన తర్వాతనా?” అన్నారు. ఆ మాటలు చెవులో రింగుమన్నాయి. ఆ దృశ్యం కళ్ళముందు కదిలింది. కాలిపోయి చిల్లులుపడిన ఆ నాటి క్రొత్తచీర యింకా పెట్టెలోనే వుంది. సుభద్ర వీధిలో నిలువలేక పోయింది. లోపలకుపోయి ఆ నాటి చీరను ముందు పెట్టుకొని పొంగివచ్చే దుఃఖాన్ని ఆపుకోలేక గొల్లున యేడ్చింది. క్రిందటి సంవత్సరం తన భర్తతో యెంత ఆనందంగా గడిపిందో యీ సంవత్సరం అంత దుఃఖంలో వుంది. యేమేమో తలచుకొని భర్త గురించి దుఃఖించే సుభద్ర ఘొల్లున వీధిలో వినవచ్చే కేకలకు భయపడి బైటకు పరుగెత్తింది.

తాతగారి వడిలో కూర్చుని మతాబాలు కాలుస్తున్న తన బిడ్డడికి, కొంచెం దూరంలో కాలే చిచ్చుబుడ్డి పగిలి పెంకులువచ్చి రెండు కళ్ళల్లోనూ గుచ్చుకు పోయేయి. కుర్రవాడు స్మృతితప్పి పడిపోయేడు. పండుగ పూట యింటిలోని వారంతా ఘొల్లుమన్నారు.

“నాలుగు వర్షాలలోనే నా భర్తను నాకు దూరం చేసి, నా నూరేళ్ళ జీవితాన్ని ధ్వంసం చేశావు. ఆ మూర్తి జ్ఞాపకార్థంగా, ఆయన పోలికకు పోలికగా....వుండే నా చిన్న బిడ్డడు నీకేమపకారం చేశాడు? నేనేమి ద్రోహం చేశాను? కండ్లులేని నా కొడుకును, భర్తలేని నన్ను చూచి నీవు ఆనందించగలవా? నీకు హృదయం లేదా? జాలి పూర్తిగా నశించి

పోయిందా?" అని భగవంతుణ్ణి తలచుకొని యేడ్చియేడ్చి క్రింద పడిపోయింది సుభద్ర.

దెబ్బ తగిలిన వ్రేలుకే దెబ్బ తగలడం, కష్టాలు వచ్చిన కుటుంబాలకే కష్టాలు రావడం మనం చూస్తూనే వున్నాం. సుభద్రకు వుండే ఆ ఒక్క ఆశ కూడా పోయింది. ధర్మరాజు లాంటి తన భర్త ప్రాణాలను, మేలిమి బంగారంలాంటి తన ముద్దుల బిడ్డ కళ్ళను, భగవంతుడు దోచుకుపోయేడు. అవి తలచుకొని తన్ను మొత్తుకోమన్నాడు. తన కొడుకు కండ్లు రెండూ పూర్తిగా పోయాయి. తన జీవితంలో వుండే ఆ ఒక్క ఆశాజ్యోతి ఆరిపోయింది. ప్రస్తుత జీవితం అంధకారం భవిష్యత్తు గాఢాంధకారం!

నెలలు గడిచేకొద్దీ సుభద్ర, ఆమె బిడ్డ యింటిలోనివారికి లోకువ కాజొచ్చారు. అన్నకు వెగటు, వదినకు చేదు, తలిదండ్రులకు చప్పన కాజొచ్చారు. యింటిలోని పని, వదిన నిష్ఠూరాలు క్రమంగా సుభద్రకు యెక్కువయ్యాయి.

ఒకనాడు అన్నా వదినా, తన మేనకోడలు గదిలో కూర్చుని అన్న తెచ్చిన మిఠాయి తింటున్నారు. తాను పని తొందరలో వున్నందువల్ల యేడుస్తున్న తన కొడుకును వూరుకోబెట్టలేక పోయింది. వాడు యేడుస్తూనే వున్నాడు. తొందరగా తన పని ముగించుకొని, ఆత్రుతగా తన కొడుకువద్దకు పరుగెత్తింది. అన్న అనే మాటలు తనకు వినిపించేయి.

"ఆ గ్రుడ్డి వెధవ అలా అరుస్తున్నాడు వాడికి కొంచెం పెట్టు" అన్నాడు వదినతో.

"యీ కాస్తా వాడికి పెడితే, అనక అమ్మాయి కేం పెట్టను. యేడవ నివ్వండి" అంది వదిన. అన్న మాట్లాడలేదు.

తన బిడ్డ గ్రుడ్డివెధవ! అన్నయేనా ఆ మాట అన్నది? ఔను! నిజమే తన బిడ్డ గ్రుడ్డివాడు. వానికే తన హృదయానికి హత్తుకొని వలవల కన్నీరు కార్చింది సుభద్ర. తన అన్నకు కూతురు పుట్టిందని వార్త వచ్చినప్పుడు తనకు కొడుకు పుట్టిందని తాను అన్నప్పుడు ముసి ముసి నవ్వులు నవ్విన తన అన్న యీనాడు తన బిడ్డను యెంత చులకనగా చూస్తాడు? అతన్ని అని ప్రయోజనమేమిటి? అంతా తన కర్మ.

క్రమంగా ఆ యింటిలో—ఒకప్పుడు తాను ఆనందంగా పెరిగిన ఆ యింటిలో అన్ని స్వేచ్ఛలు అనుభవించిన ఆ యింటిలో, తన వివాహానంతరం గౌరవాదరాలు పొందిన ఆ యింటిలో, సుభద్ర కేవలం పనిమనిషి అయిపోయింది. తన బిడ్డ ఓక దాసీబిడ్డయై పోయాడు, యెంత ఆనందంగాను, యెంత మధురంగాను తన భర్తతో గడిపే తన జీవితం యెంతలో యెంత హీనంగా మారిపోయింది?

ఒకనాడు అన్నకు వడ్డన అన్నం వడ్డించింది. ఆయన భోజనం చేస్తున్నాడు. ప్రక్కనే వున్న తన కొడుకు తడుముకుంటూ నడుస్తూ, అన్న ప్రక్కనున్న గ్లాసు తన్నివేశాడు. అందులోనున్న మజ్జిగ ఒలికిపోయింది. దానితో అన్నకు కోపంవచ్చి "గ్రుడ్డి వెధవా! ఒక్క చోట యేడవక నీకీ పెత్తనాలేమిటి?" అంటూ దెబ్బమీద దెబ్బ తన కొడుకును కొడుతూవుంటే కుర్రాడు కెవ్వు కెవ్వున యేడుస్తూంటే, దొడ్డిలో పనిచేస్తున్న తాను ఆ కేకలు విని పరుగెత్తుకువచ్చి, రెండు చేతులతోనూ తన బిడ్డను గట్టిగా పట్టుకొంది. అప్పటికే బట్టలేని ఆ చంటివాని వంటినిండా వాతలు లేచేయి. భయంతో గజగజ వణికిపోతూ "నాకు కనిపించలేదు మామయ్యోయ్. నన్ను కొట్టకు మామయ్యోయ్" అని నత్తి నత్తిగా జాలిగా యేడుస్తున్నాడు. తన్ను యెత్తుకున్న తల్లి హృదయాన్ని గట్టిగా అంటిపెట్టుకొని "అమ్మా" అని హృదయం ద్రవించుకు పోయేలా అరిచేడు.

తన భర్త వున్నప్పుడు తాను వస్తే క్షేమను వాలికించే తన అన్నయేనా యీనాడు తండ్రి లేని, రెండు కండ్లూ లేని యీ అమాయకపు పసిబిడ్డను తట్టు తేలేటట్టు కొట్టింది? తన జీవితం ఆఖరికి యెంత హీనమైపోయింది? తాను తన బిడ్డ వీళ్ళకు యెంత బరువై పోయారు? తన భర్తలేని మూలాన్ని అడిగే వాళ్ళు లేకనా యీ అధికారం? తను వుండన్నీ తన బిడ్డను యింత అధోగతికి, యింత నరకబాధకు గురిచేస్తున్నదే! ఛీ! తను బ్రతికివుండి యేం ప్రయోజనం. చనిపోతే మేలు. అయ్యో! తాను చనిపోతే తన బిడ్డ గతేంకావాలి? ఆ కండ్లులేని కబోదికి దిక్కెవ్వరు? అయ్యో భగవంతుడా నన్ను చావనీయక బ్రతుకనీయక యిలా యీ నరక కూపంలో, యీ త్రిశంకు స్వర్గంలో జీవించమంటావా?" అంటూ తన బిడ్డ వీపుమీద నున్న తట్టులను తడుముతూ భయంతో గజగజవణికే తన బిడ్డను చూచి వెక్కి వెక్కి యేడుస్తోంది సుభద్ర.

అలా యేడుస్తున్న సుభద్రను యెవ్వరో మెల్లిగా 'సుభా, సుభా' అని పిలుస్తున్నారు. బరువుగా కనురెప్పలు పైకెత్తి చూచింది. యెవరు? తన భర్త, నిజమేనా, తన భర్తయేనా?

"సుభా! యేమిటి అలా యేడుస్తున్నావు" అని తన ముఖంలో ముఖం పెట్టి తన్ను నిద్ర లేపుతున్న రమణారావును సుభద్ర రెండు చేతులతోనూ తన హృదయంమీదికి లాక్కొని గట్టిగా కావలించుకుంది. యింతలో రెండవ ప్రక్కనున్న తన బిడ్డలేచి 'అమ్మా' అని రాగం మొదలు పెట్టేడు.

చటుక్కున లేచి కుర్రవాడిని యెత్తుకొని బంగారంలా వున్న అతని కళ్ళను ముద్దు పెట్టుకొని లేవబోతుంటే చేతికి తగిలి తలగడ ప్రక్కకు జరిగింది. రాత్రి సుభద్ర వ్రాసి అక్కడ వుంచిన పత్తరం పైకి కనుపిస్తూంటే రమణారావు దాన్ని తీసి చదువబోయేడు. కాని సుభద్ర దాన్ని లాక్కుంది. 'చూపించమ'ని రమణారావు, 'చూపించన'ని సుభద్ర కొంతసేపు నవ్వులాడుకొని ఆఖరికి అనోజ రమణారావు ఆఫీసుకు సెలవు పెట్టి ఇంటివద్దనే వుండిపోయే నిబంధనమీద ఆ పత్తరం చూపించి ఆ వుదేశంతో పండుకున్న తనకు యేవిధమైన స్వప్నం వచ్చిందో చెప్పింది. చాలాసేపు యిద్దరూ నవ్వుకున్నారు.

సుభద్ర మనసు యెంతో హాయిగా వుంది. తన భర్త చనిపోలేదు. తన బిడ్డ కండ్లు పోలేదు. తాను దాసీది కాలేదు. తన కుంకుమ బొట్టు చెరిగిపోలేదు. తన గాజులు పగులలేదు. తన గృహం యెప్పటిలా కళకళలాడుతూనే వుంది. ★

## నిర్వచనం

"యజమాని అంటే ఏమిటి నాన్నగారూ?" అని అడిగాడు తండ్రిని కొడుకు.

"నేను పెందరాళే ఆఫీసుకు వచ్చిననాడు ఆలస్యంగానూ, నేను ఆలస్యంగా వచ్చిననాడు పెందరాళేనూ వచ్చే పెద్ద మనిషిని యజమాని అంటారు నాయనా!" అన్నాడు తండ్రి.

